తప్పిపోయిన భాగమును కనుగొనుట

గోరాన్ -క్రొయేషియా

బాస్కెట్‌బాల్ అంటే గోరాన్‌కి ప్రాణం. 12 సంవత్సరాల వయస్సు నుండి, అతను దాని గురించి ఆలోచించేవాడు, మరియు కలలు కనేవాడు. ఎప్పటికైనా ఒక ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ ప్లేయర్ అవ్వడం అతని లక్ష్యం.

క్రొయేషియాలోని ఉన్నత పాఠశాలలో చదువు పూర్తిచేసిన తర్వాత, యునైటెడ్ స్టేట్‌లోని ఫోర్ట్ కెంట్, నందలి మైనే విశ్వవిద్యాలయం నుండి బాస్కెట్‌బాల్ స్కాలర్షిప్ వచ్చినప్పుడు బాస్కెట్‌బాల్ ప్లేయర్ అయ్యే అతని కల దాదాపు నెరవేరుచున్నట్లు కనిపించింది.

ఉత్తర మైన్లో, గోరాన్ బిజినెస్ మేనేజ్మెంట్ చదువుతూ, 'స్టూడెంట్–అథ్లెట్' కార్యక్రమంలో భాగంగా కఠినమైన శిక్షణ పొందాడు. కానీ తన చదువు చివరి సంవత్సరానికి వచ్చేసరికి, తాను ప్రొఫెషనల్ లీగ్‌లో స్థానం సంపాదించలేనన్న వాస్తవ పరిస్థితి అతనికి అర్థమైంది. “నా చిరకాల స్వప్నం కూలిపోవడంతో , అన్నీ అర్థరహితంగా అనిపించాయి.” అని గోరాన్ అన్నాడు.

అతను బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీలో పట్టభద్రుడయ్యాడు. క్రొయేషియాకు తిరిగి వచ్చి, జాగ్రెబ్‌లో టాక్స్ కన్సల్టింగ్ ఉద్యోగంలో చేరాడు. బయటకు చూడటానికి అతని జీవితం విజయవంతంగా ఉన్నది.కానీ, లోలోపల అతను శూన్యంగా ఉన్నాడు. “నేను నైట్ క్లబ్‌లో ఉన్నప్పుడు, అకస్మాత్తుగా నేను ఇక్కడ ఏమి చేస్తున్నాను? ఈ జీవితం కూడా అర్థంలేనిది.” అని గోరాన్ అనుకునేవాడు. గోరాన్ ఒక మంచి కుటుంబంలో పెరిగాడు. అతనికి బాస్కెట్‌బాల్‌పై తీవ్రమైన ఆసక్తి కలిగిన సమయంలోనే, అతని తల్లి 'సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ లతో కలిసి బైబిల్ అధ్యయనం చేయడం ప్రారంభించి, బాప్తిస్మం తీసుకుంది. అప్పుడప్పుడు గోరాన్ తల్లితో కలిసి చర్చికి వెళ్లేవాడు. అతను అమెరికాకు వెళ్లే ముందు, తల్లి అతనికి ఆంగ్ల భాషలో ఉన్న ఒక బైబిల్ను ఇచ్చింది.యూనివర్సిటీ లో ఉన్నప్పుడు, అతను బైబిలును కొన్నిసార్లు చదివాడు, ముఖ్యంగా ప్రకటన గ్రంథంను కొద్దిగా, అర్థం చేసుకున్నాడు. కష్ట సమయాల్లో కూడా ప్రార్థించాడు. కానీ అతను ఎప్పుడూ దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని అనుభవించలేదు.

ఇప్పుడు క్రొయేషియాకు తిరిగి వచ్చి, తన జీవితానికి ఒక అర్థాన్ని మళ్లీ ప్రయత్నించాలని నిర్ణయించుకున్నాడు. “నేను ఇలా అనుకున్నాను: 'నేను అన్నీ

ప్రయత్నించాను. ఇక మిగిలి ఉన్న ఏకైక మార్గం బైబిలును పరిశీలించి, దేవునితో కూడిన జీవితం గురించి తెలుసుకోవడమే.'" అని తలంచి అతను బైబిలును శ్రద్ధగా చదవడం, ప్రార్థించడం మొదలుపెట్టాడు.

కేవలం తన తల్లి అనుసరించిన మార్గాన్ని కాకుండా, తనకంటూ ఒక సొంత మార్గాన్ని కనుగొనాలనే ఉద్దేశంతో, గోరాన్ ఆదివారం ఆరాధన జరిపే ఒక చర్చికి వెళ్లడం ప్రారంభించాడు. కానీ అక్కడ ఒక విషయం అతన్ని కలవరపెట్టింది."సబ్బాతు, ఎప్పుడూ నా కంటిలో ముల్లులా ఉంటుంది. చిన్నప్పటి నుండి, బైబిల్ ఏమి చెప్పిందో, నాకు తెలుసు" అన్నాడు.

అతనితో కలిసి బైబిలును అధ్యయనం చేస్తున్న బృందం, నిర్గమకాండము 20వ అధ్యాయమును అధ్యయనం చేస్తున్నప్పుడు,నాల్గవ ఆజ్ఞ యొక్క వివరణను అతను శ్రద్ధగా విన్నాడు వారు దానిని క్లుప్తంగా, ఇప్పుడు మన సబ్బాతు ఆదివారం" అని బైబిలును అధ్యయనాన్ని ముందుకు కొనసాగించారు. అందుకు గోరాన్ ఒప్పుకోలేదు.ఒక రోజు రాత్రి గోరాన్ తన హృదయాన్ని కుమ్మరిస్తూ ప్రార్థించిన తరువాత ,అతను యెషయా 58వ అధ్యాయాన్ని తెరిచి, విశ్రాంతి దినాన్ని "ఆనందకరమైనది" అని పిలువబడుటను గురించి చదివాడు.ఆ మాటలు అతని మనసును లోతుగా తాకాయి. అతనిలో విశ్వాసం బలపర్చబడెను.అతను జాగ్రెబ్లోని సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చిని సందర్శించాలని నిర్ణయించుకున్నాడు. అతను తన తల్లిని కూడా తనతో పాటు రమ్మని ఆహ్వానించాడు. "ఎడ్వెంటిస్ట్ చర్చికి నేను వచ్చిన వెంటనే నేను నా ఇంటికి వచ్చిన అనుభూతి చెందాను" అని అతను చెప్పాడు.

ఇప్పుడు అతను బాప్తిస్మం కోసం సిద్ధంగా ఉన్నాడు, కానీ ఎలెన్ జి. వైట్ గారిని గూర్చిన ఒక ప్రశ్న మిగిలి ఉంది: ఈ సమయంలో, అతను చర్చిలో డేనియెలా అనే యువతిని కలుసుకున్నాడు. తరువాత ఆమె అతనికి భార్యఅయ్యింది. ఎలెన్ జి. వైట్ గారి ప్రవచనా పరిచర్యను గురించి తనకున్న ఆందోళనను డేనియెలా తో పంచుకున్నాడు . డానియెలా అతనితో, "సరే, మీ అభిప్రాయాన్ని అలా ఉంచండి. అయితే ఈ వీడియోను ఒక్కసారి చూడండి" అని చెప్పింది.ఆ వీడియోలో బైబిల్ నందు పేర్కొనబడిన ప్రవక్త యొక్క లక్షణాలు జాగ్రత్తగా వివరించ బడెను. అది సరియైనదిగా గోరాన్ కు అనిపించింది.

గోరాన్, ఎలెన్ జి. వైట్ గారి ప్రవచన గ్రంథాలను చదవడం ప్రారంభించాడు.

"డానియెలాతో కలిసి నేను బైబిలును ఎక్కువగా ఎలెన్ వైట్ రచనలను అధ్యయనం చేసి వాటిని అంగీకరించాను. నేను సరైన మార్గంలో ఉన్నాను."అని గోరాన్ చెప్పాడు.

ఆరు నెలల తరువాత అతను జాగ్రెబ్ 1 చర్చ్ నందు బాప్తిస్మం తీసుకున్నాడు. తరువాత, గోరాన్ మరియు డానియెలా అక్కడ వివాహం చేసుకున్నారు. "చివరకు నేను తప్పిపోయిన భాగాన్ని యేసులో కనుగొన్నాను " అని అతను చెప్పాడు.

అయితే కథ అక్కడితో ముగియలేదు. తాము పొందిన ఆనందం ఇతరులు కూడా అనుభవించాలని కోరుకొని, గోరాన్ మరియు డానియెలా "పుస్తకాలు బహుమతిగా ఇచ్చుట" అని పిలువబడే ఔట్రీచ్ కార్యక్రమాన్ని, ఫేస్ బుక్ ద్వారా ప్రారంభించారు. వారు " మహా సంఘర్షణ, యుగయుగాల ఆకాంక్ష , మరియు ఇతర ఎలెన్ వైట్ గారి పుస్తకాల ఉచిత కాపీలను అందించసాగారు.

ఈ కార్యక్రమానికి క్రొయేషియా అంతటా విపరీతమైన స్పందన వచ్చింది. 10 వేలకు పైగా పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రజలకు ఆసక్తి పెరగడంతో, ట్రాన్స్ యూరోపియన్ డివిజన్ అంతటా ఈ ప్రాజెక్ట్ విస్తరించేందుకు సహాయపడింది. మరియు ఇలాంటి కార్యక్రమాలు పొరుగు దేశాలలో కూడా ప్రారంభమయ్యాయి.

గోరాన్ మరియు జాగ్రెబ్ 1 చర్చి ఇతర యవ్వన సభ్యులు, వారు అధ్యయనం చేయుచున్న బైబిల్ అంశాలను, "బైబిల్ సత్యాలు" అనే ఆన్‌లైన్ కోర్సు ప్రారంభించి, అందులో చదువసాగారు. ఈ కోర్సుకు వేల మంది నమోదు చేసుకున్నారు. తన ఆధ్యాత్మిక జీవితాన్ని దాదాపు విడిచిపెట్టిన ఒక విద్యార్థి,ఇప్పుడు ఒక సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ పాస్టర్ కావడానికి బైబిల్ అధ్యయనాలను చదువుతున్నాడు.

2020లో జరిగిన, వినాశకరమైన భూకంపంవలన అనేకమంది ప్రజల జీవితాలను మార్చుచున్న జాగ్రెబ్ చర్చి, మరమ్మత్తు చేయలేని విధంగా దెబ్బతిన్నది. అందుచేత చర్చిని కూల్చివేయవలసి వచ్చింది."ఇది హృదయ విదారకమైన సంఘటన. అయినను మేము 13వ సబ్బాతు కానుకల ప్రాజెక్ట్ ను గురించి విన్నప్పుడు,అది మాకు నిరీక్షణను కలిగించినది" అని గోరాన్ చెప్పారు. చర్చి భవనం లేకపోవచ్చు, కానీ మిషనరి పరిచర్య

కొనసాగుతుంది. ఈ శక్తివంతమైన సమాజం యొక్క విశ్వాసం బలంగా ఉంటుంది. సోషల్ మీడియా, ఆన్‌లైన్ ద్వారా బైబిలు అధ్యయనాలు, మరియు వ్యక్తిగత సాక్ష్యములు, అవి గతంలో కంటే మరి ఎక్కువ మందికి చేరువయ్యాయి.

మీ 13 వ సబ్బాతు కానుకలద్వారా జాగ్రెబ్ నందు నూతన చర్చి పునర్నిర్మాణం కొరకు సహాయం చేయండి.గోరాన్ వంటి వ్యక్తులు,తప్పిపోయిన భాగాన్ని జాగ్రెబ్ నందు కనుగొనగలరు. మీరు ధారాళముగా ఇచ్చుచున్న కానుకలను బట్టి మీకు మా కృతజ్ఞతలు.